RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

ఆదివారం 04 మే 2025

quicktodaynews.com



### మాజీ ఉపసర్పంచ్ సతీమణి పార్థివదేహానికి

## నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే






**దామరచర్ల, మే 03 (క్విక్ టుడే న్యూస్)**

దామరచర్ల గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ కొండారపు వీర సైదులు సతీమణి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు దామరచర్లకు చేరుకొని వీర సైదులు సతీమణి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట కుందూరు వీరకోటిరెడ్డి, ఆంగోతు హాతిరాం నాయక్, సోము సైదిరెడ్డి, బాల సత్యనారాయణ, కందుల నాగిరెడ్డి, గుగులోతు వీరబాబు నాయక్, ఆపద్బ%శీ%దు ఫౌండర్ షేక్ రఫీ బాయ్, విష్ణు, అనిల్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు వీర సైదులు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్ వినియోగం ప్రాణాంతకం

### - ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్






**మిర్యాలగూడ, మే 03 (క్విక్ టుడే న్యూస్)**

శనివారం నాడు మిర్యాలగూడ పట్టణం సుందరయ్య పార్కులో మాదకద్రవ్యాల వినియోగమునకు వ్యతిరేకంగా, మత్తు బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నా యువతకు, సందేశాలతో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కొరకు, తనవంతు కృషి చేస్తున్న సూర్యాపేట జిల్లా, మద్దిరాల మండలం, గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు గా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ జాతర, ఉత్సవాలు, వారాంత సంతలలో, రద్దీగా ఉన్న ప్రాంతాల్లో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తున్నారు. మద్యపానం ధూమపానం ఆరోగ్యానికి హానికరం, డ్రగ్స్ వద్దు ప్రాణమే ముద్దు, సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు చేతుల మైక్ పట్టుకొని విచిత్ర వేషధారణతో వినూత్నంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

## మరిడిమాంబ అమ్మవారి వీధిలైట్లను

## రిపేరు చేయించిన కార్పొరేటర్ రౌత్ శ్రీనివాస్





**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో(క్విక్ టుడే న్యూస్):**

జీవీఎంసీ79 వ వార్డు పరిధి లంకెలపాలెం జంక్షన్ నుండి ఫార్మాసిటీ వెళ్లే ఫ్లై రహదారిలో ఓవర్ బ్రిడ్జి పై లైట్లను రిపేరు చేయించిన కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, అలాగే రేపు రాబోయే మరిడిమాంబ అమ్మవారి పండగ సందర్భంగా గ్రామం పరిధిలో గల అన్ని ప్రాంతాల్లో వెలగని వీధిలైట్లను రిపేరు చేయించిన కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరుగు మరిడిమాంబ అమ్మవారి పండగ కు సర్వం సిద్ధం చేయిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ప్రతి 10 నిమిషాలకు బస్సు

### ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కవిత

**మేడిపల్లి, మే 3 (క్విక్ టుడే న్యూస్):**

చెంగిచెర్లః చెర్లపవల్లి రైల్వే స్టేషన్ నుండి నడిచే ప్రత్యేక రైలు ప్రయాణికుల రవాణా సౌకర్యార్థం ఉదయం 4.20 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సు నడుపుతున్నట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో శనివారం ఆమే మాట్లాడుతు చెర్లపల్లి రైల్వే స్టేషన్ కు మణుగూరు, చెన్నై ఎక్ ప్రెస్ ప్రత్యేక రైల్లు ప్రతి రోజు ఉదయం చేరుకుంటున్నందున వారి రవాణా సౌకర్యార్థం బస్సు సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. చెర్లపల్లి నుండి సికింద్రాబాద్ వయా మల్లాపూర్, హబ్సిగూడ మీదుగా వెళ్లే 250సీ రూట్ బస్సులు ఉదయం 4.20 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ప్రతి 10 నిమిషాలకు ఒక్క బస్సు నడుస్తున్నట్లు చెప్పారు. చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఉప్పల్ మీదుగా చార్మినార్ వెళ్లే రూట్ నెంబర్ 71ఏ ఉదయం 5.20 నుండి రాత్రి 8.40 గంటల వరకు ప్రతి 20 నిమిషాలకు ఒక్క బస్సు, చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి పటాన్ చెరువుకు ఉదయం 4.25 నుండి 9.50 గంట వరకు ప్రతి 30 నిమిషాలకు ఒక్క బస్సు, పటాన్ చెరువు నుండి చెర్లపల్లి రైల్వే స్టేషన్ కు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 3.15 వరకు ప్రతి 30 నిమిషాలకు ఒక్క బస్సు, చెర్లపల్లి నుండి ఇసీఐఎల్ మీదుగా సికింద్రాబాద్ వెళ్లే రూట్ నెంబర్ 18హెచ్ ఉదయం 4.30 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ప్రతి 10 నిమిషాలకు ఒక్క బస్సు, చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఉప్పల్, ఎల్ బీ నగర్ మీదుగా మెహిదిపట్నం వెళ్లే రూట్ నెంబర్ 300 ఉదయం 3.30 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు, చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఉప్పల్, రామంతాపూర్, హిమాయత్ నగర్ మీదుగా బోరబండకు వెళ్లే రూట్ నెంబర్ 113ఎఫ్ ఉదయం 8.35 గంటల నుండి రాత్రి 7.35 గంటల వరకు నడపుతున్నట్లు తెలిపారు. రైలు ప్రయాణికుల సౌకర్యార్థం చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఉప్పల్ మీదుగా 139 బస్ సర్వీసులను నడుపుతుండగా ఇటీవల మరో 123 బస్సులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సు సేవలను ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆమె కోరారు.



# దేశవ్యాప్తంగా కులగణనపై వేముల నాదం గౌడ్ హర్షం

**మేడిపల్లి, మేడ3 (క్విక్ టుడే న్యూస్):**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కులగణన చేపట్టడాన్ని బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకు లు వేముల నాదం గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణ యం దేశానికి వెన్నుముకగా నిలుస్తుందని ఆయన అభి ప్రాయపడ్డారు.తెలంగాణలో కులగణన ప్రారం భం కావడం తో, దేశవ్యాప్తంగా కేంద్ర , ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయని వేము ల నాదం గౌడ్ తెలిపారు. ప్రధా న మంత్రి నరేంద్ర మోదీ కూడా దేశవ్యాప్తంగా కులగ ణన చేప డతామని ప్రకటించడం పట్ల దేశ



ప్రజలు మరియు నాయకు లు సంతోషం వ్యక్తం చేస్తున్నా రని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేముల నాదం గౌడ్ మాట్లాడుతూ, తెలం గాణ ప్రభుత్వం తీసుకున్న చొరవ దేశవ్యాప్తంగా సామాజిక న్యాయం కోసం ఎదురుచూస్తు న్న వర్గాలకు ఒక ఆశాకిరణం లాంటిదని అన్నారు. కులగణ న ద్వారా వెల్లడయ్యే గణాంకా లు ప్రభుత్వాలకు సరైన విధానాలు రూపొందించడానికి ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి ఉపయోగపడ తాయని ఆయ న ఆశాభావం వ్యక్తం చేశారు.


# రవీంద్ర భారతిని 2006లో కోటి

# 30 లక్షలతో కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసింది

### - పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి

**మిర్యాలగూడ, మే 03 (క్విక్ టుడే న్యూస్)**

మినీ రవీంద్రభారతిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ శు క్రవారం నాడు బి.ఆర్.ఎస్ పార్టీ వాళ్లు ఇదే వేదికగా శాసనసభ్యులు బిఎల్ఆర్ పై అవాకులు, చవాకులు పేలుతూ బి.ఆర్.ఎస్



పార్టీ మాజీ శాసనసభ్యులు భాస్కరరావు, తదితర నాయకులు వారు చేసినటువంటి అవినీతి పనులను కప్పిపుచ్చుకోవటానికి, మసిపూసి మారేడు కాయ్య చేయాలనే ఉద్దేశంతో నోటికి వచ్చినట్లుగా మాట్లాడటం జరిగింద. మినీ రవీంద్ర భారతి పేరుని ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా కె.సి.ఆర్ కళాభారతి గా నామకరణం చేయడం, ఎంతవరకు సమంజసమో ఇక్కడ ఉన్న మీడియా మిత్రులందరికి కూడా తెలుసునని, అదేవిధంగా ఈ మినీ రవీంద్ర భారతి 2006లో కాంగ్రెస్ పార్టీ యం.పీ జైపాల్ రెడ్డి తీసుకు వచ్చినటువంటి నిధులతో శంకుస్థాపన చేసుకుని, దాని నిర్మాణ ప్రారంభం చేయడం జరిగింది. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ యం.పీ గుత్తా సుఖేందర్ రెడ్డి కోటి 30లక్షల ఫండ్ తీసుకురావడం జరిగింది. మిగిలిన మొత్తాన్ని టి.ఎఫ్.యు.ఐ.డి.సి నిధుల ద్వారా తీసుకువచ్చి దాదాపుగా 9కోట్ల వ్యయంతో ఈ మినీ రవీంద్రభారతిని నిర్మాణం చేయడం జరిగింది. దీనిలో మొదటగా కాంట్రాక్ట్ తీసుకున్నటువంటి వారు నష్టపోయే విధంగా ఈ బి.ఆర్.ఎస్ పార్టీ వాళ్ళు బిల్లు రాకుండా చేసి వారిని దివాలా తీయించి, ఆ వర్కులను భాస్కరరావు వారి బినామీలకు ఇప్పించి, ఎస్టిమేట్లను పలుమార్లు మార్చి, బిల్లులు ఎక్కువగా రాయించుకొని, నాసిరకం పనులు చేసినటువంటి ఘనత మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు దేనిని, భాస్కర్ రావు నిన్న మాట్లాడుతూ సెంట్రల్ ఏ.సి చేయించానని చాలా గొప్పగా చెప్పుకున్నారు. వారు అంత గొప్పగా సెంట్రల్ ఏ.సి చేయిస్తే మొన్న జరిగినటువంటి ప్రభాకర్ పదవి విరమణ కార్యక్రమంలో కూలర్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని భాస్కరరావు హయాంలో ఉన్నటువంటి డి.ఇ తో అన్ని దొంగ బిల్లులు రాయించుకుని అందులో అన్ని నాసిరకం వర్కులు చేసి వారి బిల్లులు పాస్ చేయించుకునేందుకు బతికి ఉన్నటువంటి అప్పటి సీ.ఎం కే.సీ.ఆర్ పేరుని పెట్టి బిల్లులు పాస్ చేయించుకోవాలని దుర్దేశంతో కే.సీ.ఆర్ కళాభారతిగా పేరు



పెట్టారని, అధికారికంగా దానికి ఎలాంటి ఆనవాళ్లు లేవని, అది కేవలం మినీ రవీంద్ర భారతి గానే పిలవబడుతుందని, అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు క్యాంప్ ఆఫీస్ ఆయన కట్టించిందని, అందులో ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్ ఉండవద్దని అవాకులు, చివాకులు మాట్లాడారు. అయితే క్యాంప్ ఆఫీస్ అనేది కే.సీ.ఆర్ అబ్బ సొత్తు గానీ, భాస్కరరావు అబ్బ సొత్తు గానీ కాదని. అది తెలంగాణ ప్రజల ఆస్తి అని ఎమ్మెల్యేగా ఎవరు ఉంటే వారు అందులో ఉండే అధికారం ఉందని, ఆ మాత్రం జ్ఞానం కూడా లేని భాస్కరరావు మిర్యాలగూడ పేరు కూడా మార్చుమన అడ్డగోలుగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని, వారు ఆంధ్ర ప్రాంతంలోని నాదెండ్ల నుండి వచ్చి ఇక్కడ జానా రెడ్డి సూట్ కేసులు మోస్తూ, అక్కడి మాటలు ఇక్కడ, ఇక్కడి మాటలు అక్కడ చేరవేస్తూ అందరి వాడైనా ప్రియతమ నేత జానారెడ్డిని మోసం చేసి, మాయ మాటలు చెప్పి, ఎమ్మెల్యే అయ్యి గెలిపించిన పార్టీని నమ్మి సీటు ఇచ్చిన పెద్దలు జానా రెడ్డి ని మోసం చేసిన విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలిసిన విషయమే, మాజీ సీ.ఎం కే.సీ.ఆర్ ఫామ్ హౌస్ లో ఉంటే మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు బోట్ క్లబ్ లో ఉండే విషయం మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని, మన నాయకుడు ఎం.పీ రఘువీర్, ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ల ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి అభివృద్ధిని చూసి ఓర్వలేక, ఈ బి.ఆర్.ఎస్ నాయకులు పిచ్చి ముదిరి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, మరొకసారి ఇలా మాట్లాడితే ఈ ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, మాజీ ఎంపీటీసీ బెజ్జం సాయి, జడ్పిటిసి నాగు నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిలి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, పాతూరు ప్రసాద్, బండి యాదగిరి రెడ్డి, రుణాల్ రెడ్డి, రవి నాయక్, కొమ్మన నాగలక్ష్మి, పందిరి అనిత, ఆలగడప గిరిధర్, జావీద్, మోయిజా యాదగిరి, గుంజ శ్రీను, చల్లా వెంకన్న, గంధం రామకృష్ణ, క్రికెటర్ జానీ, మల్లాల అమృత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సలీం, జిల్లా ఎన్.ఎస్.ఈ అధ్యక్షుడు ఆరిఫ్, పగడాలనాగిరెడ్డి, రమేష్ నాయక్, బంటు లక్ష్మీనారాయణ, మేకల శ్రీనివాస్, బాసాని గిరి, గోదాల జానకి రామ్ రెడ్డి, గొట్టిముక్కల లక్ష్మణ్, అబ్దుల్లా, బెజ్జం నాగరాజు, బూడిద సైదులు, విష్ణు, ఉబ్బపెల్లి కాశయ్య, బంటు వీటి, బంటు శ్రీను, సోమగాని శ్రీను, గోవర్ధన చారి, చక్రి, ఔట శ్రీను, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్, వెంకటకృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఫర్వేజ్ ఖాన్, సోషల్ మీడియా కన్వీనర్ శరత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

ఆదివారం 04 మే 2025 quicktodaynews.com



## ఉత్సాహంగా చిల్డ్రన్ బైబిల్ క్లబ్ కార్యక్రమం

### తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలుపాల్గొన్న చిన్నారులు



**హుజూర్ నగర్, మే 3, (క్విక్ టుడే న్యూస్) :**

పట్టణంలోని షాలోమ్ చర్చి లో తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన నిర్వహించిన చిల్డ్రన్ బైబిల్ క్లబ్ కార్యక్రమం శనివారం ముగిసింది. వేడుకల్లో భాగంగా ఏడాది వయసు నుంచి 15 సంవత్సరాల వయసున్న 50 మంది చిన్నారులకు ఆధ్యాత్మిక, సామాజిక అంశాలపై చర్చి నిర్వాహకులు తరగతులు చెప్పారు. పాటలు, నాటకాల ద్వారా ఏసుక్రీస్తును ఆరాధించారు. ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్న చిన్నారులకు దాతలు అల్పాహారం, భోజనం అందించారు. చర్చి పాస్టర్ జీజే కాంతా రావు ఆధ్వర్యంలో సెక్రటరీ డేనియల్, ట్రెజరర్ స్వాతి ,దారా అనిల్ సహకారంతో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేశారు. చర్చి టీచర్లు స్వాతి, సుమలత, లలిత, జెస్సికా, స్వరూప చిన్నారులకు బైబిల్ సందేశాన్ని బోధించారు.

## విద్య, వైద్య, ఉపాధి

## హక్కుల సాధనకై నిరంతర పోరు

### ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు సోమరాజు

### మేడిపల్లి లో ఘనంగా ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం



**మేడిపల్లి, మే3 (క్విక్ టుడే న్యూస్):**


విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధనకై నిరంతర పోరు సల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) మాజీ రాష్ట్ర నాయకులు సోమరాజు పిలుపునిచ్చారు.ఎఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎఐవైఎఫ్ మేడిపల్లి మండల సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్ లో యువజన సంఘ జెండాను సోమరాజు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు సోమరాజు, ఎఐవైఎఫ్ మేడిపల్లి మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ మన దేశ భవిష్యత్తు తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనదన్నారు.యువతరంలో ప్రగతిశీల, అభ్యుదయ భావాలను, దేశభక్తి, లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను, నైతిక విలువలను, మానవత్వాన్ని పాదుకొల్పడానికి అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నిరంతరం కృషి సల్పుతున్నదన్నారు. దేశం కోసం ప్రాణార్పణ చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ లాంటి అమరవీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని స్వాతంత్ర్యోద్యమంలో, యువకులను సమీకరించి వీరోచితమైన పోరాట జరిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఇస్తారి, ఖాదర్, పృధ్వి, నాగచైతన్య, ఎషూ, అఖిలేష్, ప్రశాంత్, వంశి, దుగ్గు, సాయి తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో పలు పోలీస్ స్టేషన్స్‌లో క్లెయిమ్

### చేయని వాహనాలకు సరైన పత్రాలు చూపించి తీసుకెళ్ళగలరు


### - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**నల్గొండ, మే 03 (క్విక్ టుడే న్యూస్)**



జిల్లాలోనీ వివిధ పోలీస్ స్టేషన్స్ పరిధిలో గల క్లెయిమ్ చేయని, వదిలివేసిన వాహనాలు కింద పలు సందర్భాలలో కేసులు నమోదు అయిన 73 ద్వి చక్ర వాహనాలు జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రానికి తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వాహనాలు సంబంధిత వాహన యజమానులు ఎవరైనా ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లో వాహన డాక్యుమెంట్లు చూపించుకుని తమ యొక్క వాహనాలను తీసుకొని వెళ్లగలరని అన్నారు. లేని యెడల 6 నెలల కాల వ్యవధిలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించి బహిరంగ వేలం వేయబడును అని తెలిపారు. ఈ యొక్క వాహనాల పూర్తి వివరాలను జిల్లా అధికారిక ఫేస్ బుక్, ట్విట్టర్ లో పొందుపర్చినట్లు తెలిపారు. పూర్తి వివరాలు కొరకు సంప్రదించాల్సిన సంబంధిత అధికారులు మోటర్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ సూరప్ప నాయుడు ఫోన్ నంబర్ 8712670170 ని సంప్రదించగలరని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలియజేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**తొర్రూర్ మే 03(క్విక్ టుడే న్యూస్)**

పట్టణ కేంద్రం లోని విద్యుత్ మరమ్మతుల 11 కేవీ ఫీడర్స్ మరమ్మత్తులలో భాగంగా తొర్రూర్ సబ్ స్టేషన్ లో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తొర్రూరు డివిజనల్ ఇంజనీర్ జి. మధుసూదన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# హైటెక్ హంగులతో తొర్రూర్ నుండి

# ఉప్పల్ కు రెండు రాజధాని ఏసి బస్సులు ప్రారంభం

### మహిళలను లక్షాధికారులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### మహాలక్ష్మి పథకం,గృహజ్యోతి,సన్న బియ్యం,యువ వికాస స్కీం పథకాలు చేపట్టి చరిత్రలో

### నిలిచిపోయిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

### పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు యశస్విని రెడ్డి, ఇంచార్జి ఝాన్సీ రెడ్డి

**తొర్రూర్ మే 03(క్విక్ టుడే న్యూస్)**









ప్రభుత్వ ఆదేశాలననుసరించితొర్రూర్ టీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ వి.పద్మావతి ఆధ్వర్యంలో తొర్రూర్ బస్టాండ్ లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా హైటెక్ హంగులతో కొత్త సర్వీసులను లాంచ్ చేసేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో, ఆర్టీసీ యాజమాన్యంతో కలిసి తాజాగా తొర్రూర్ వయా తిరుమలగిరి మోత్కూరు మీదుగా హైదరాబాద్ కు చేరుకునేందుకు రెండు రాజధాని ఏసీ బస్సులను 12.05 నిమిషాలకు జెండా ఊపి ప్రారంభించినట్లు డిపో మేనేజర్ వి పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ ఆర్టీసీని ప్రగతి పథంలో నడిపించేందుకు, మహిళలకు ప్రాధాన్యతనిస్తూ పెద్దపీట వేస్తూ మహాలక్ష్మి పథకం గృహజ్యోతి, సన్న బియ్యం,యువ వికాస్ వంటి పథకాలు చేపట్టి చరిత్ర సృష్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. హైటెక్ బస్సులకు దీటుగా ప్రయాణికుల సౌకర్యార్థం మరింత మెరుగైన సేవలు అందించేందుకు సురక్షితమైన వేగవంతమైన హైటెక్ హంగులతో రూపొందించిన రెండు రాజధాని ఏసి బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. ఇప్పటికే ఆర్టీసీలో వీలైనంత సాంకేతికతను ఉపయోగిస్తున్నామని, ప్రయాణికులకు నిత్యం ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించాలని మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని గతంలో పార్టీ వారికి కేటాయించినట్లు కాకుండా పక్క పకడ్బందీ తో పార్టీలకతీతంగా అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా నిర్ణయం తీసుకున్నామని నాయకులకు కూడా అర్హులైన వారినే అధికారులకు సూచించి సహకరించాలని కోరామని తెలిపారు.తొర్రూరు లో మినీ ట్యాంక్ బండ్ కు చిన్నపిల్లర్ లు పెట్టి వదిలేసి 8 సంవత్సరాలు గ డ ు న స్త న్న వ ట్టి ం చ ు క ు న్నా నా ద ు డే కరువయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ చెప్పని పథకాలను కూడా అమలు చేస్తూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకొని ప్రజల మెప్పు పొందుతుందని అన్నారు.టిఎఫ్ ఎడిసి కింద నాకు వచ్చిన ఐదు కోట్లను తొర్రూరు మినీ ట్యాంక్ బండ్ పనులకు ఖర్చు చేయనున్నామని బ్రిడ్జి పనుల ఆసంపూర్తిగా చేసి వదిలేసి వెళ్లిపోయారని ఆ బ్రిడ్జి నిర్మాణం కొరకు మూడు కోట్ల రూపాయల ఎస్టిమేషన్ వేసి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు పంపించామని,ఎనిమిది నుంచి పది కోట్ల వరకు నిధులతో మినీ ట్యాంక్ పనులు పూర్తి చేస్తామని అన్నారు. వంద పడకల ఆస్పత్రికి కూడా త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఇంకా తొర్రూర్ పట్టణం అభివృద్ధిలో చేయాల్సిన పనులు, మేనిఫెస్టోలో పెట్టిన పనులు చేపడతామని అన్నారు.అనంతరం డిపో మేనేజర్ వి పద్మావతి మాట్లాడుతూ..తొర్రూరు డిపో నుండి వయా తిరుమలగిరి మోత్కూరు ఉప్పల్ వరకు రెండు ఏసి రాజధాని బస్సులను నడుపుతున్నామని తొర్రూర్ నుండి ఉప్పల్ కు వెళ్ళేందుకు ఎసీ బస్ సమయం తొర్రూర్ నుండి ఉప్పల్ కు 5:20,11:00,13:00,18:30 ఉప్పల్ నుండి తొర్రూర్ కు 6:50, 9:20, 14:40,16:50 టైమింగ్ షెడ్యూల్ ను నిర్ణయించామని టికెట్ ఫెర్ కూడా తొర్రూర్ నుండి ఉప్పల్ కు 370 రూపాయలు తొర్రూర్ నుండి తిరుమలగిరి కి 100 రూపాయలు తొర్రూర్ నుండి మోత్కూరుకు 150 రూపాయలు టికెట్ ఫెయిర్ నిర్ణయించామని అన్నారు. తొర్రూరు పట్టణ ప్రాంత పరిసరాలలో ఉన్న ప్రజలు ప్రయాణించుటకు ఇట్టి బస్సులను అందుబాటులోకి తీసుకొస్తున్నామని చిన్న వెహికిల్ లో ప్రయాణం ప్రమాదం, పెద్ద వెహికల్ లో ప్రయాణం సురక్షితం అనే నినాదాలు పాటిస్తూ ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డిపో అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.విజయ్ కుమార్, ఎం ఎఫ్,జి.రజిత ట్రాఫిక్ ఇంచార్జి,ఎస్ మల్లికార్జున బస్టాండ్ ఎస్.ఎం,ఆర్ ఎస్ కుమార్,పి.మహేందర్ రెడ్డి సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్,తొర్రూరు డిపో సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

### సంకీర్తన మండలి సమన్వయకర్తగా

## జీయర్ స్వామిచే ప్రశంసలు పొందిన ఇమ్మడి రాంబాబు

**తొర్రూరు మే 03(క్విక్ టుడే న్యూస్)**

డివిజన్ కి చెందిన ధార్మిక కార్యకర్త, తొర్రూరు వికాస తరంగిణి శాఖ పిఆర్వో ఇమ్మడి రాంబాబు సంకీర్తన మండలి సమన్వయకర్తగా జీయర్ స్వామి చే ప్రశంసలు పొందినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ అండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి నేతృత్వంలో వరంగల్ లో చేపట్టిన సంకీర్తన మండలి శోభాయాత్రలకు తొర్రూర్ ప్రాంతం నుంచి భజన కోలాట బృందాలను పాల్గొనేట్లు చేయడమే కాకుండా జిల్లా రాష్ట్రస్థాయిలో ఆయా బృందాలను పాల్గొనేలా ప్రోత్సహించినందుకు తన సేవలను ప్రశంసిస్తూ, మరింత ధార్మిక సేవ చేసేందుకు ఉత్సాహపరుస్తు ,స్వామి వారి చేతుల మీదుగా శుక్రవారం ముచ్చింతల్ లో సమతా మూర్తి రామానుజ స్వామి వారి 1008 తిరు నక్షత్ర మహోత్సవ వేడుకలు జరిగిన సందర్భంలో ప్రశంసా పత్రం అందుకున్నట్లు చెప్పారు. తనతో పాటు శ్రీరామ గిరి కి చెందిన బొమ్మిడి వినోద్



రెడ్డి తదితరులు ప్రశంసలు అందుకున్నారని చెప్పారు ఇందుకు ప్రోత్సహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా వికాసతరంగిణి శాఖ అధ్యక్షులు డాక్టర్ మచ్చ రాధాకృష్ణ కి,తొర్రూర్ వికాస్ తరంగణి అధ్యక్షులు కుందూరు గీతారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను చెప్పారు..

## భారత రాజ్యాంగ పరిరక్షణను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలి

### రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**తొర్రూరు మే 03(క్విక్ టుడే న్యూస్)**



భారత రాజ్యాంగ పరిరక్షణను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్, జై బాపు, జై భీమ్, జై సంవిధన్ కార్యక్రమం పాలకుర్తి ఇంచార్జ్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ లు అన్నారు.ఏఐసీసీ మరియు పీసీసీ ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ఆధ్వర్యంలో మండలంలోని హరిపిరాల గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా వారు రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పై ఉందన్నారు ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. అహింస శాంతి సిద్ధాంతాలను కాపాడుకునేం దుకే ఏఐసీసీ ఉద్యమ కార్యక్రమమును రూపొందించింది అన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు ఏకం కావాలని పిలుపునిచ్చా రు.భారత రాజ్యాంగ అమలుకు 75 సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా "జై బాపు, జై భీమ్" కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశా రు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయా లన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని,రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వర రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్,పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, కిషోర్ రెడ్డి,డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు,చిత్తలూరి శ్రీనివాస్,అశోక్ రెడ్డి,చెవిటి సధాకర్,బూర్గుల ప్రశాంతి,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తోట అశోక్, యూత్ అధ్యక్షుడు గద్దల మధు, మహిళా అధ్యక్షురాలు చెవిటి లింగమ్మ, స్థానిక నాయకులు వల్లపు మల్లయ్య,వల్లపు నారాయణ, రావుల కిషన్ రెడ్డి, రణధీర్ రెడ్డి,పరశు రాములు, రాఘవులు,గద్దల సుజాత తదితరులు పాల్గొన్నారు.